క్లుప్తంగా

శివాజీ స్ఫూర్తితో ముందుకుసాగాలి



ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

మామడ: హైందవ ధర్మ పరిరక్షణ కోసం పాటుపడిన శివాజీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పరిమండల్ గ్రామంలో శివాజీ విగ్రహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసమ్మ రాజు, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి పూజలు



కుంకుమపూజలో భక్తులు

లోకేశ్వరం: మండలకేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం ముదిరాజ్ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనల అనంతరం ఒకరికొకరు గాజులు వేసుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆ తర్వాత భక్తులు పెద్దమ్మతల్లి నగలను సమీపంలోని గోదావరికి తీసుకెళ్లి పూజలు చేశారు. గంగాజలం తీసుకొచ్చి పెద్దమ్మతల్లి ప్రతిమలకు అభిషేకం చేశారు.

'బీసీ రిజర్వేషన్లు సముచితమే'

నిర్మల్‌టౌన్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రక విజయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం నారాయణగౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించి.. అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు.

భయాందోళనతోనే అధిక వ్యాధులు

నిర్మల్‌టౌన్: శరీర వ్యాధుల్లో అధికశాతం మనసులోని ఉద్వేగాలు, భయాందోళనతోనే కలుగుతాయని శివరాజ యోగి కృష్ణ స్వామీజీ పేర్కొన్నారు. ఆదివారం స్వామీజీ మార్గ నిర్దేశకత్వంలో శ్రీ మహదేవ్ శక్తి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బంగల్‌పేట్‌లోని రాధశ్యామల ఆలయంలో ఆరోగ్య సేవా శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రీవాణి (ఎండీ ఆయుర్వేదం) వైద్యపరీక్షలు నిర్వహించారు. స్వామీజీ మాట్లాడుతూ యోగా, ధ్యా నం, ప్రాణాయామం వంటి విధానాలు అలవాటు చేసుకోవాలని సూచించారు. 150 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు గంగనీళ్ల జాతరకు దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వికి ప యనమయ్యారు. అక్కడి నదీ జలాలను గ్రామానికి తీసుకొచ్చి గ్రామదేవతలకు అభిషేకం చేశారు.

లోకేశ్వరం: మండలంలోని గొడిసెరా గ్రామంలో ఆదివారం గంగపోచమ్మ పండుగ నిర్వహించారు. గ్రామంలోని పోచమ్మ నగలను సమీపంలోని గోదావరికి తీసుకెళ్లి పూజలు చేశారు. అనంతరం గంగాజలం తీసుకొచ్చి గ్రామదేవతలకు అభిషేకం చేశారు. మహిళలు హారతులతో మొక్కులు తీర్చుకున్నారు.

నేడు పీవో, ఏపీవోలకు శిక్షణ

తానూరు: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఉదయం 10 గంటలకు పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీవో విశ్వేశ్వరరావ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీవో, ఏపీవోలు హాజరవాలని కోరారు.

వానల్‌పాడ్‌లో భక్తుల రద్దీ



అమ్మవారు

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్‌లో చింత చెట్టుకు స్వయంభుగా వెలిసిన దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. గతేడాది మాదిరి ఈసారి కూడా గ్రామస్తులు అమ్మవారి దీక్షలు స్వీకరించి ఆలయం వద్ద సేవలు అందిస్తున్నారు. రోజు అన్నదానం చేస్తుండగా ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



నిర్మల్‌లోని ఎన్టీఆర్ మార్గ్-2లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాలనీవాసులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ ఎన్టీఆర్ మార్గ్-2లో ఆదివారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమలతో గౌరమ్మను తయారు చేసి.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటం వేస్తూ బతుకమ్మ ఆడారు. మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): దుబాయ్‌లో గల్ఫ్ తెలంగాణ అసోసియేషన్ (జీటీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండలంలోని తురాటి గ్రామానికి చెందిన సట్ల మానస-రాజు దంపతులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.

ఖానాపూర్: దుబాయ్‌లోని ఆల్‌కోజ్ ప్రాంతంలో ఉన్న స్ప్రింగ్ డాల్ స్కూల్‌లో జిల్లాకు చెందిన గల్ఫ్ కార్మికులు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పెద్ది రవికుమార్, మూడారపు పవన్‌సాయి, సతీశ్, దినేశ్, గంగయ్య, గంగాదాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆర్.బి.వి.ఆర్.ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. దీనికి నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవిత హాజరయ్యారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల వద్ద మహిళలు ఆడిపాడారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వడ్డీ రాజేందర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారి దామోదర్‌రెడ్డి, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



నర్సాపూర్(జి) : దుబాయ్‌లో పాల్గొన్న జిల్లా వాసులు



దుబాయ్‌లోని ఆల్‌కోజ్ ప్రాంతంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా వాసులు



నిర్మల్‌లోని రెడ్డి ఫంక్షన్‌హాలు వద్ద..

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

జిల్లావ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుర్గాదేవి మండపాల వద్ద కుంకుమార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదానాలు చేశారు. పలు గ్రామాల్లో ఇంటి నుంచి బోనాలు తీసుకొచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఖానాపూర్‌లోని అంబేడ్కర్‌నగర్ కాలనీలో దుర్గాదేవి మండపం వద్ద ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. దస్తురాబాద్‌లోని దుర్గమ్మ సన్నిధిలో మహా చండీయాగం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్: దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ముధోల్: తరోడాలో కుంకుమార్చనలు



కుంటాల : లింబా(బి)లో మండపం వద్ద..



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో బోనాలతో భక్తులు

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



ఖానాపూర్‌లో జయంతిలో పాల్గొన్న నాయకులు



తానూరులో నిర్వహిస్తున్న యువకులు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పట్టణ అధ్యక్షుడు మనోజ్ తదితరులు ఉన్నారు.

తానూరు: మండలకేంద్రంతోపాటు మొగ్లి గ్రామంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని రాంటెక్ గ్రామంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్‌లో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్, నాయకులు శైలేందర్, శ్రీనివాస్, రాజేందర్, సుధాకర్, రంజిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కపల్లె రిజర్వేషన్ మార్చాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

దస్తురాబాద్: మండలంలోని పెర్కపల్లెలో సర్పంచ్ స్థానానికి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ కల్పించడాన్ని నిరసిస్తూ ఆదివారం గ్రామస్తులు కలమడుగు-పాండ్వపూర్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పెర్కపల్లె గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్న 554 మంది ఓటర్లలో 550 మంది బీసీలు, నలుగురు ఎస్టీలు ఉన్నారని పేర్కొన్నారు. ఎస్సీలు లేని మా గ్రామంలో సర్పంచ్ స్థానాన్ని రిజర్వేషన్‌లో ఎస్సీలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించారని.. అసలు మా గ్రామంలో ఎస్సీలు లేరని అధికారుల తప్పిదంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ నిలిపివేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. ఎస్సై సాయికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని నచ్చజెప్పడంతో రాస్తారోకో విరమించారు. గ్రామపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

కుభీర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు



కుభీర్‌లో సమావేశమైన స్వయం సేవకులు

కుభీర్: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆదివారం దసరా ఉత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర గ్రామవికాస్ సహ సంయోజకుడు వేంపల్లి ప్రతాప్ హాజరై మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి ఈ దసరాకు వందేళ్లు పూర్తికానున్న సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ సామాజిక సమరసత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కుల రహిత సమాజాన్ని ఆర్‌ఎస్‌ఎస్ కోరుకుంటుందని పేర్కొన్నారు. భారత దేశాన్ని విశ్వగురు చేయాలనే లక్ష్యంతో 44 అనుబంధ సంఘాలు పని చేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం శక్తివంతమైన ప్రభుత్వం ఉందని, త్వరలోనే భారత్ విశ్వగురు అవుతుందని ధీమా వ్యక్తంజేశారు. ప్రతి ఒక్కరూ సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవాలని సూచించారు. ముఖ్య అతిథులుగా సాతావార్ రాజేశ్వర్, డాక్టర్ పెంటాజీ వ్యవహరించారు. కుభీర్, పల్సి, జామ్‌గాం గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసాటౌన్: పట్టణంలోని కిసాన్‌గల్లిలో ఆదివారం ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన వక్తగా విభాగ్ పర్యావరణ ప్రముఖ్ రాంనరేశ్ హాజరై మాట్లాడారు. హిందువుల ఐక్యతకు పంచపరివర్తన్ ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తుందన్నారు. 1925లో ప్రారంభమై దేశభక్తి, హిందుత్వ ఆధార సంస్థలతో పనిచేస్తుందన్నారు. దేశ అభివృద్ధికి హిందువులు పాటుపడాలని సూచించారు. సామాజిక సామరస్యం, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌరవిధులు ప్రతి కుటుంబంలో పాటించాలని పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా ఇంటింటి జనజాగరణ చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కుంటాల: రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ పేర్కొన్నారు. కమ్యూనిటీ బతుకమ్మలో భాగంగా ఆదివారం మండలంలోని కల్లూరు దుర్గాదేవి మండపం వద్ద మహిళలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అపరిచితులకు బ్యాంకు, ఆధార్ వివరాలు, ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. ఏఎస్సై జీవన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

గజ్జలమ్మకు పూజలు

కుంటాల: మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు.

మత సామరస్యం చాటిన యువకుడు

లక్ష్మణచాంద: మండలకేంద్రానికి చెందిన వాజిద్ అనే ముస్లిం యువకుడు మతసామరస్యం చాటాడు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవంలో భాగంగా ఆదివారం వాజిద్ ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వాజిద్‌ను వీడీసీ సభ్యులు సన్మానించారు.

కుల నిర్మూలనకు పోరాటం

ఖానాపూర్: జ్యోతిబా పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు పోరాడుదామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అడవి సారంగాపూర్, జిల్లెడుకుంట గ్రామాల్లో కులవ్యవస్థకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో అంకుశ్‌రావు, భీంరావు, రాజన్న, లింగు, చందు, మోహన్ తదితరులు ఉన్నారు.

బ్యాంకు పథకాలు వినియోగించుకోవాలి

మామడ: గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకు పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని లీడ్ ఇండియా డిస్ట్రిక్ మేనేజర్ రాంగోపాల్ అన్నారు. ఆదివారం మండలంలోని తాండ్ర గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వడ్యాల్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంకు రుణాలు, పంటరుణాలు, బీమా పథకాలను ప్రజలకు వివరించారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, ఐకేపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల రిజర్వేషన్ ఇలా..

- జిల్లాలోని 18 జెడ్పీటీసీలు, 157 ఎంపీటీసీ స్థానాలకు ఖరారు
- పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు

నిర్మల్‌చైన్‌గేట్: స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేయడంతో జిల్లాలో ఆశావహుల సందడి మొదలైంది. జిల్లాలోని 18 జెడ్పీటీసీలు, ఎంపీపీ, 157 ఎంపీటీసీ స్థానాలతోపాటు గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల స్థానాలకు అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించింది. ముసాయిదా రిజర్వేషన్ల జాబితాను శనివారం జిల్లాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల ఎదుట ప్రదర్శించారు. దీంతో ఆశా వహులు పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తమ వారిని మచ్చిక చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

మండలాల వారీగా

నిర్మల్‌రూరల్ మండలం

గ్రామం	రిజర్వేషన్
అక్కపూర్	జనరల్ మహిళ
కొండాపూర్	బీసీ మహిళ
న్యూముజ్గి	బీసీ జనరల్
వెంగాపేట్	బీసీ జనరల్
రత్నాపూర్‌కండ్లి	ఎస్సీ జనరల్
మేడిపల్లి	ఎస్టీ జనరల్
చిట్యాల	జనరల్

దిలావర్‌పూర్ మండలం

గ్రామం	రిజర్వేషన్
దిలావర్‌పూర్-1	బీసీ మహిళ
గుండంపల్లి	బీసీ జనరల్
కాల్వ	బీసీ జనరల్
సాంగ్వి	ఎస్టీ జనరల్
సిర్గాపూర్	ఎస్సీ జనరల్

నర్సాపూర్(జి) మండలం

గ్రామం	రిజర్వేషన్
నర్సాపూర్(జి)-1	జనరల్ మహిళ
చాకుపల్లి	బీసీ జనరల్
నర్సాపూర్(జి)-2	బీసీ జనరల్
రాంపూర్	ఎస్సీ జనరల్
గొల్లమాడ	ఎస్టీ జనరల్
తురాటి	బీసీ మహిళ
కుస్లి	జనరల్

పెంబి మండలం

గ్రామం	రిజర్వేషన్
పెంబి	ఎస్టీ జనరల్
శెట్టిపల్లి	బీసీ జనరల్
వెంకంపోచంపాడు	ఎస్టీ మహిళ
పసుపుల	జనరల్
మందపల్లి	జనరల్ మహిళ

సారంగపూర్ మండలం

గ్రామం	రిజర్వేషన్
జామ్	బీసీ జనరల్
ఆలూర్	జనరల్
ధని	ఎస్టీ జనరల్
సారంగాపూర్	బీసీ జనరల్
పొంకూర్	ఎస్టీ మహిళ
చించోలియం	బీసీ జనరల్
చించోలి(బి)	బీసీ మహిళ
బీరవెల్లి	ఎస్సీ మహిళ
తాండ్ర(జి)	బీసీ మహిళ
బోరిగాం	ఎస్సీ జనరల్
కౌట్ల(బి)	ఎస్టీ జనరల్
హనుమాన్‌తండా	బీసీ మహిళ
అడెల్లి	జనరల్
పొట్యా	జనరల్ మహిళ

భైంసా మండలం

గ్రామం	రిజర్వేషన్
మహాగాం	జనరల్ మహిళ
దేగాం	జనరల్
మీర్జాపూర్	బీసీ మహిళ
చిమండ్	ఎస్సీ మహిళ
ఎగ్గాం	జనరల్
కోతల్‌గాం	బీసీ జనరల్
వానల్‌పాడ్	ఎస్సీ జనరల్
వాలేగాం	బీసీ మహిళ
కామోల్	బీసీ జనరల్
ఈలేగాం	బీసీ జనరల్
తిమ్మాపూర్	జనరల్ మహిళ

సోన్ మండలం

గ్రామం	రిజర్వేషన్
సోన్-2	ఎస్సీ జనరల్
సోన్-1	బీసీ మహిళ
న్యూవెల్మల్	జనరల్ మహిళ
కడ్తాల్	బీసీ జనరల్
పాక్‌పట్ల	బీసీ జనరల్
కూచనపల్లి	ఎస్టీ జనరల్
మాదాపూర్	జనరల్
జాఫ్రాపూర్	జనరల్

కడెం మండలం

గ్రామం	రిజర్వేషన్
నవాబ్‌పేట్	బీసీ జనరల్
ఎల్లగడప	ఎస్సీ మహిళ
లింగాపూర్	బీసీ మహిళ
పెద్దూర్	బీసీ మహిళ
బెల్లాల్	బీసీ జనరల్
కన్నాపూర్	ఎస్సీ జనరల్
మద్దిపడగ	ఎస్టీ మహిళ
ఉడుంపూర్	జనరల్
ధర్మాజీపేట	ఎస్టీ జనరల్
అల్లంపల్లి	జనరల్ మహిళ

మామడ మండలం

గ్రామం	రిజర్వేషన్
పొన్కల్-2	జనరల్ మహిళ
పొన్కల్-1	బీసీ జనరల్
న్యూసంగ్వి	బీసీ మహిళ
కమల్‌కోట్	ఎస్సీ జనరల్
మామడ	ఎస్టీ మహిళ
కొరటికల్	బీసీ జనరల్
దిమ్మదుర్తి	ఎస్టీ జనరల్
పరిమండల్	బీసీ మహిళ
వాస్తాపూర్	జనరల్

కుభీర్ మండలం

గ్రామం	రిజర్వేషన్
కుభీర్-2	జనరల్ మహిళ
సాంగ్వి	బీసీ జనరల్
నిగ్వా	బీసీ మహిళ
కుభీర్-1	జనరల్
పార్డి(బి)	ఎస్సీ జనరల్
న్యూసాంవ్లీ	ఎస్సీ మహిళ
పల్సి	బీసీ మహిళ
గోడపూర్	బీసీ మహిళ
రంజని	ఎస్టీ జనరల్
చోండీ	ఎస్టీ మహిళ
చాత	ఎస్టీ జనరల్
సిరిపెల్లి	బీసీ జనరల్
హల్దా	బీసీ జనరల్
రామ్‌నాయక్ తండా	జనరల్

బాసర మండలం..

గ్రామం	రిజర్వేషన్
ఓని	ఎస్సీ జనరల్
బిద్రెల్లి	బీసీ జనరల్
బాసర-1	బీసీ జనరల్
టక్లీ	జనరల్ మహిళ
బాసర-2	జనరల్
కిర్గుల్(బి)	బీసీ మహిళ

తానూరు మండలం

గ్రామం	రిజర్వేషన్
భోసి	జనరల్
మహాలింగి	బీసీ జనరల్
జౌలా(బి)	ఎస్సీ జనరల్
తానూర్	బీసీ మహిళ
బెంబెర	ఎస్సీ మహిళ
జౌలా(కె)	బీసీ మహిళ
ఎల్వి	బీసీ జనరల్
ఎల్వత్	బీసీ జనరల్
కొలూరు	ఎస్టీ జనరల్
బోల్సా	జనరల్
మొగ్లి	జనరల్ మహిళ

ఖానాపూర్ మండలం

గ్రామం	రిజర్వేషన్
బాదన్‌కుర్తి	బీసీ జనరల్
మస్కాపూర్	జనరల్
బావాపూర్(కె)	జనరల్ మహిళ
పాతఎల్లాపూర్	బీసీ జనరల్
సూర్యాపూర్	ఎస్సీ జనరల్
సత్తనపల్లి	ఎస్టీ జనరల్
బీర్నంది	బీసీ మహిళ
రాజురా	జనరల్

దస్తురాబాద్ మండలం

గ్రామం	రిజర్వేషన్
బూత్కూర్	బీసీ మహిళ
దస్తురాబాద్	బీసీ జనరల్
రేవోజిపేట	జనరల్
బుట్టాపూర్	ఎస్సీ జనరల్
మున్యాల్	ఎస్టీ జనరల్

లక్ష్మణచాంద మండలం

గ్రామం	రిజర్వేషన్
లక్ష్మణచాంద-2	జనరల్ మహిళ
లక్ష్మణచాంద-1	ఎస్సీ జనరల్
పీచర	ఎస్సీ మహిళ
మల్లాపూర్	బీసీ జనరల్
రాచాపూర్	బీసీ జనరల్
వడ్యాల్	బీసీ మహిళ
పార్‌పెల్లి	జనరల్
నర్సాపూర్ (డబ్ల్యూ)	బీసీ మహిళ
చామన్‌పెల్లి	జనరల్

కుంటాల మండలం

గ్రామం	రిజర్వేషన్
లింబా(కే)	బీసీ జనరల్
కుంటాల	జనరల్ మహిళ
కల్లూర్	ఎస్సీ జనరల్
ఓలా	బీసీ జనరల్
అంబకంటి	ఎస్టీ జనరల్
అందకూర్	బీసీ మహిళ
దౌనెల్లి	జనరల్

ముధోల్ మండలం

గ్రామం	రిజర్వేషన్
అష్ట	బీసీ జనరల్
బోరిగాం	బీసీ మహిళ
చింతకుంట	ఎస్సీ జనరల్
ఎడ్‌బిడ్	ఎస్సీ మహిళ
ముధోల్-1.	జనరల్
ముధోల్-2.	జనరల్ మహిళ
ముధోల్-3.	బీసీ జనరల్
రామ్‌టెక్	బీసీ మహిళ
తరోడ	జనరల్
విట్టోలి	ఎస్టీ జనరల్

లోకేశ్వరం మండలం

గ్రామం	రిజర్వేషన్
రాజురా	జనరల్
మన్మధ	బీసీ జనరల్
గడ్‌చాంద	ఎస్సీ మహిళా
ధర్మోరా	బీసీ మహిళ
లోకేశ్వరం	బీసీ మహిళ
బిలోలి	బీసీ జనరల్
న్యూరాయపూర్(కే)	జనరల్ మహిళ
అబ్దుల్లాపూర్	ఎస్సీ జనరల్
పిప్రి	ఎస్టీ జనరల్
పుస్పూర్	జనరల్

కేంద్రమంత్రిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



సంజయ్‌తో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఖానాపూర్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ కరీంనగర్‌లో కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సంజయ్ పార్టీ శ్రేణులకు సూచించారు. అనంతరం కరీంనగర్‌లోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నాయకులు దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు అంకం మహేందర్, మనోజ్, అనిల్‌రావు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్, రాజు, సురేందర్, నారాయణ, రవీందర్, సందీప్ తదితరులు ఉన్నారు.